చెరువు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి తదితరులు

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదర్షాకోట్, శాంతినగర్ ఫేస్-1,2,3,4, లక్ష్మీనగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, యాదయ్యనగర్ కాలనీల వాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. హైదర్షాకోట్ ఎర్రకుంట కట్ట సుందీకరణ అభివృద్ధి పనులను చేపట్టాలని, కట్టపై ఉన్న షట్టర్లు తొలగించాలని ఆయనకు వినతిపత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని, ఎర్రకుంట చెరువు అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహించి పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ ఇన్‌చార్జి టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్డు పనులు



బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ధాత్రి కాలనీలో బీజేపీ నాయకుడు నీరుడి శేఖర్‌ముదిరాజ్ తన సొంత నిధులతో సీసీ రోడ్డు పనులను చేయించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన ఈ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్డు పూర్తిగా అస్తావ్యస్తంగా మారిందని, పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లినప్పటికీ స్పందించలేదన్నారు. దీంతో కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులు చూసి తాను పనులు చేపట్టించామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తాము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం



అత్తాపూర్: డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ అస్తావ్యస్తంగా మారిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. తేజస్విని కాలనీలో ఓ ప్రార్థన మందిరం సమీపంలో డ్రైనేజీ నీరు నిలవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పనులు చేయడానికి ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదని అధికారులు సమాధానాలు ఇవ్వడంతో తీవ్ర ఆవేదనకు గురైతున్నారు. ఎక్కడికి అక్కడ డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తే ఇలాంటి సమస్యలు తలెత్తవని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు వెంటనే పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వినాయకుడి లడ్డూ@రూ.24 వేలు

బండ్లగూడ: భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుల నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గణనాథుడి లడ్డులను కొనుగోలు చేసేందుకు భక్తులు పోటీపడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను వేలం పాటలో 24 వేలకు చింతల విజయ్‌కుమార్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించి లడ్డూను అందించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



అత్తాపూర్: ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ నిమ్మల వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం .. పిల్లర్ నంబర్-5 ఫ్లైఓవర్ దారుల్ ఉలూమ్, అరంఘర్ చౌరస్తా వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతని గురించి ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. దీంతో మృతదేహాని ఆసుపత్రి మార్చురీకి తరలించారు.


చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు



చల్లా నర్సింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రాజేంద్రనగర్: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్టణ మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ధనుంజయ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జిల్లపల్లి నరేందర్, శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు మహ్మద్ తాజుద్దీన్, బి-బ్లాక్ అధ్యక్షులు మహ్మద్ ఖాలేద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్: తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి జన్మదిన దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంగళారం గోవర్ధన్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీంభరత్, అత్తాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి తదితరులున్నారు.



చల్లా నర్సింహ్మారెడ్డిని గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



మణికొండలోని గణపతి పూజలో కార్తిక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



అలకాపూర్ వినాయక పూజలో ఆర్‌ఎస్ఎస్ రాష్ట్ర కార్యవా రమేష్ తదితరులు



అలకాపూర్ ఎంజీ పార్కు గణేష్ వద్ద సాంస్కృతిక నృత్యాలు చేసిన బాలికలు



అలకాపూర్ సెక్టార్ వన్ వినాయక ఉత్సవాలలో కళాకారుళలను సత్కరించిన నిర్వాహకులు

ఆటపాటలతో నవరాత్రులు

మణికొండ: వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆటపాటలు, రంగోళి పోటీలు, అన్నదానాలు, గణపతి హోమాలు, ప్రత్యేక పూజలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద శనివారం వినాయక పూజలు, హోమాలు, పెద్ద ఎత్తున అన్నదానాలు, పిల్లలకు, పెద్దలకు రంగోళి, చైర్, కోలాటం తదితర ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున భక్తులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు వినాయక మండపాలలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పి. కార్తిక్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్‌ఎస్ఎస్ రాష్ట్ర ప్రాంత కార్యవా రమేష్ అలకాపూర్ వినాయక ఉత్సవాలలో పాల్గొన్నారు. నిమజ్జనానికి మరో రెండు రోజులు మాత్రమే ఉండటం, వరుసగా నాలుగు రోజులు సెలవులు రావటంతో పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటున్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్లలో కొలువుదీరిన వినాయకులకు వైభవంగా మొక్కులు చెల్లించుకుంటున్నారు. చిన్నారులకు సంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహించడంతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. హైదర్షాకోట్, గంధంగూడలలోని కాలనీలలోని వినాయకులను డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో కుమార్‌యాదవ్, రాజేష్‌బాబు, భాస్కర్, యాదేష్, శివ తదితరులున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లోని పద్మశ్రీహిల్స్‌లో శ్రీ మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి పూజలు జరిగాయి. ఈ పూజల్లో కార్పొరేటర్ పద్మావతిపాపయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పూజల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



మణికొండ గార్డన్ గణపతి పూజలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి తదితరులు



పద్మశ్రీహిల్స్‌లో గణేష్ పూజలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ తదితరులు



శనివారం బైరాగిగూడ శివసాయినగర్ కాలనీలో జరిగిన వరసిద్ధి వినాయక కల్యాణ మహోత్సవానికి హాజరైన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



నెక్నాంపూర్‌లో బీజేపీ నాయకుడు అంజన్‌కుమార్ గౌడ్



అలకాపూర్ వినాయక ఉత్సవాల్లో భక్తులు



అలకాపూర్ వినాయక ఉత్సవాల నిర్వాహక కమిటీ సభ్యులు



పూజలు నిర్వహించిన షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్



గంధంగూడలో గణేష్ పూజల్లో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



అలకాపూర్ గణేష్ పూజలో మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్, నిర్వాహకులు



నార్సింగి ఐడియల్ నెస్ట్ అపార్ట్‌మెంట్ గణేష్ పూజలో కౌన్సిలర్ లక్ష్మీప్రవళిక కిరణ్‌లు



యాదవమిత్ర కాలనీలోని గణేష్ పూజలో పిఏసిఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్ తదితరులు



వివేకానందకాలనీలో వినాయకుడి వేషధారణలో నృత్యరూపకం



గాంధీనగర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ ముదిరాజ్ కుటుంబ సభ్యులు



సన్‌సిటీ గౌతమ్ మోడల్ స్కూల్‌లో గణపయ్యకు పూజలు...



వినాయకుడి పూజల్లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

సీతారాం ఏచూరికి నివాళులు



నార్సింగిలో నివాళులు అర్పించిన సీఐటీయు నాయకులు



ఏచూరికి నివాళులర్పించిన సీపీఎం మండల నేతలు

మణికొండ: పేద బడుగు, బలహీన వర్గాల కొరకు తన జీవితాన్ని అంకితం ఇచ్చి అనేక పోరాటాలు చేసిన విప్లవ నాయకుడు సీతారాం ఏచూరికి శనివారం నార్సింగి మున్సిపల్ కేంద్రంలో సీఐటీయు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉన్నత కుటుంబంలో పుట్టి పేదల కొరకు జీవతాంతం సామాన్య జీవితం గడిపిన వ్యక్తి అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, జనార్ధన్‌రెడ్డి, వీరేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్: సీపీఎం జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల మండల సీపీఎం నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉద్యమ నాయకుడిగా ఆయన పోరాటం, రాజకీయ నేతగా ఆయన అందించిన సేవలు అందరికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సీరటి మల్లేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, పవన్‌కుమార్,మల్లేష్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారులకు ఉపాధి



మణికొండ: మంచిరేవులలోని ఇటికస్ చెరువులో జిల్లా సహకార సంఘం అందించిన లక్ష చేపపిల్లలను శనివారం మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు ప్రవీణ్‌ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురిసి చెరువులన్నీ నిండటంతో మత్స్య కారులకు మంచి ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల జీవనాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులలో మురికి నీరు కలవకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శంకరయ్య ముదిరాజ్, డైరెక్టర్‌లు బిక్షపతి, కిరణ్, వీరేష్, విక్రమ్, బాబా సాయి తదతరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



సునీత

మణికొండ: మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. నార్సింగి ఏఎస్సై బుచ్చయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పుప్పాలగూడ గ్రామానికి చెందిన సునీత మతిస్థిమితం సరిగా లేక ఇంట్లోనే ఉంటుంది. శుక్రవారం ఆమె ఎవ్వరికి చెప్పకుండా ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోగా, తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త రాజేందర్ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు. ఆమె గురించి ఆచూకీ తెలిసిన వారు 9440727853 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఏఎస్సై కోరారు.

సీబీఐటీ సహాయ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

మణికొండ: గండిపేటలోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాలలో సీఎస్ఈ విభాగం సహాయ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కె. కార్తిక్‌కు ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తి చేయటంతో డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. గ్రోవోల్ఫ్, హార్మొనీ శోధన అల్గారిథమ్‌లను ఉపయోగించి వైర్‌లెస్ సెన్సార్ నెట్ వర్క్‌లలో జీవిత సమయాన్ని మెరుగుపరచడం ఆయన పరిశోధన చేశారు. శనివారం ఆయనను ప్రిన్సిపాల్ సీవీ నరసింహులు ఆయనతో పాటు సీఎస్ఈ విభాగాధిపతిని అభినందించారు. తోటి అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



మణికొండలో ఎగ్జిబిషన్‌కు ఆదరణ



కొండపల్లి బొమ్మలను కొనుగోలు చేస్తున్న మహిళలు

మణికొండ: దేశ వ్యాప్తంగా చేతి వృత్తుల వారు తయారు చేసిన బట్టలు, గృహోపకరణ వస్తువుల ఎగ్జిబిషన్ మణికొండ పైప్‌లైన్ రోడ్డులో సుందర్ గార్డన్ ఫంక్షన్ హాల్‌లో కొనసాగుతుండటంతో ప్రజలు ఆదరిస్తున్నారు. ఇందులో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ లెనిన్, కలంకారి, బెంగాల్ కాటన్ చీరలతో పాటు డ్రస్ మెటీరియల్, డిజైనర్ బ్లౌస్‌లు, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రాం గోల్డ్ జ్యువలరీ, జైపూర్ బెడ్‌షీట్, కొండపల్లి బొమ్మలు, పర్సులు, గృహోపకరణ వస్తువులను అమ్మకాలు జరుపుతున్నారు. అనేక రాష్ట్రాలలో చేతి వృత్తి కళాకారులు తయారు చేసిన వస్తువులన్నీ ఒకే చోట మంచి నాణ్యతతో లభిస్తుండటంతో కొనుగోలు దారులు ఆదరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. కొన్ని రోజులు మాత్రమే ఎగ్జిబిషన్ ఉంటుందని, మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



డ్రస్ మెటీరియల్స్‌ను కొనుగోలు చేస్తున్న మహిళలు

విజువలైజేషన్ నాలెడ్జి అవసరం



మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో ఉన్న కళాశాలలో శుక్ర, శనివారాలలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం వారు పవర్ బీఐ ఉపయోగించే డేటా విజువైలజేషన్‌పై రెండు రోజుల వర్క్ షాప్‌ను నిర్వహించారు. శనివారం ముగింపు ఉత్సవంలో శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్మద పాల్గొని మాట్లాడుతూ.. ఇలాంటి వర్క్‌షాప్‌లతో విద్యార్థినీలకు ప్రాక్టికల్ విజువైజలేషన్ అనుభవం వస్తుందని, విద్యార్థులకు సిలబస్‌తో పాటు విజువలైజేషన్ నాలెడ్జి ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి వర్క్ షాపులలో విరివిగా విద్యార్థినీలు పాల్గొని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్‌లుగా పాంటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ సంతోషిరాణి, డాక్టర్ లక్ష్మీ, సీఎస్‌సీ హెచ్ఓడీ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ అనంత కృష్ణతో పాటు 240మంది విద్యార్థినీలు పాల్గొన్నారు.